## 208 వ అధ్యాయం

## ٢٠٨ ـ بَابُ الْحَثِّ عَلَى صَلاَةِ تَحِيَّةِ الْمَسْجِدِ بِرَكْعَتَيْنِ وَكَرَاهِيَةِ الْجُلُوسِ قَبْلَ أَنْ يُصَلِّيَ رَكْعَتَيْنِ فِي أَيِّ وَقْتٍ دَخَلَ وَسَوَاءٌ صَلَّى رَكْعَتَيْنِ بِنِيَّةِ التَّحِيَّةِ أَوْ صَلاَةَ فَرِيضَةٍ أَوْ سُنَّةً رَاتِبَةً أَوْ غَيْرَهَا

## రెండు రకాతులు 'తహియ్యతుల్ మస్జిద్' నమాజు చేయాలి, ఏ వేళప్పుడు మస్జిద్‌లోకి వెళ్ళినా రెండు రకాతులు చేయకుండా కూర్చోవటం అవాంఛనీయం, ఆ రెండు రకాతులు తహియ్యతుల్ మస్జిద్ సంకల్పంతో లేక ఫర్జ్ సంకల్పంతో లేక సున్నతె రాతిబా సంకల్పంతో మరే నమాజు సంకల్పంతోనయినా చేయవచ్చు

١١٤٥ ـ عن أَبي قتادةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «إذا دَخلَ أَحَدُكُمُ المَسْجِدَ، فَلا يَجْلِسْ حَتَّى يُصَلِّيَ رَكْعَتَيْنِ» متفقٌ عليه.

1145. హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: మీలో ఎవరయినా మస్జిద్‌లోకి ప్రవేశిస్తే రెండు రకాతుల నమాజ్ చేసేంతవరకు కూర్చోకూడదు. (బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*

١١٤٦ ـ وعن جابرٍ، رَضِيَ اللهُ عَنْهُ قالَ: أَتَيْتُ النَّبِيَّ ﷺ وهوَ في المَسْجِدِ، فَقَالَ: «صَلِّ رَكعَتَيْنِ» متفقٌ عليه.

1146. హజ్రత్ జాబిర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మస్జిద్‌లో ఉండగా నేనాయన దగ్గరికి వెళ్ళాను. అప్పుడాయన నాతో "రెండు రకాతులు

నమాజ్ చెయ్యి" అని అన్నారు.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం- సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

## ముఖ్యాంశాలు

పై రెండు హదీసుల్లోనూ 'తహియ్యతుల్ మస్జిద్ నమాజు' రెండు రకాతులు చేయమని ఆదేశించటం జరిగింది. ఇది కనిష్ఠ సంఖ్య. వాస్తవానికి తహియ్యతుల్ మస్జిద్ నమాజులో మనిషి రెండేసి రకాతుల చొప్పున ఎన్ని రకాతులయినా చేసుకోగలడు. అసలు ఏమీ చేయకుండా మస్జిద్‌లోకి వెళ్ళి కూర్చోవటం అయిష్టకరమైన చర్యగా పరిగణించబడుతుంది. మస్జిద్‌లోకి ప్రవేశించే వ్యక్తి ఫర్జ్, సున్నతె ముఅక్కదా మొదలగు ఏ నమాజు చేసినా అతను తహియ్యతుల్ మస్జిద్ నమాజు పాటించినట్లుగానే భావింపబడుతుందని ఇమామ్ నవవీ (రహ్మ్లై) అభిప్రాయం. ఆయన ఈ అధ్యాయానికి పెట్టిన శీర్షిక ద్వారా కూడా ఈ విషయం బోధపడుతున్నది.

కొంతమంది పండితులు పై హదీసులోని ఆజ్ఞను అనివార్యమైనదిగా భావిస్తున్నారు. అలాంటివారి దృష్టిలో 'తహియ్యతుల్ మస్జిద్' నమాజును తప్పనిసరిగా పాటించవలసి ఉంటుంది. మరికొంతమంది విద్వాంసులు పై ఆజ్ఞ ఉపదేశపూర్వకమైనదేగాని అనివార్యమైనది కాదని తలపోశారు. వీరి అభిప్రాయంలో 'తహియ్యతుల్ మస్జిద్' నమాజ్ పాటించటం అభిలషణీయం (ముస్తహబ్).